# పగిలిన అద్దంలో

# చెదిరిన బింబాలు

– గుడిసేవ సుందరరామయ్య

## అనుపమ

"బావా!" గట్టిగా అరవా లను కొన్నాను.

కాని, గొంతు పెగల్లేదు.

హృదయాంతరాళాల్లోంచి పైకి చిమ్ముతున్న దుఃఖం, వరదలా ఉబికి వస్తున్న ఆవేశం నన్ను అశక్తురాల్ని చేశాయి.

కళ్ళముందు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టమని మనస్సు ఒత్తిడి చేసింది. అయినా, కోపాగ్నిలో ఆహుతి అవుతున్న శలభాన్ని రక్షించలేకపోయాను.

"అమ్మా!" అంటూ నన్ను చుట్టుకు పోయిన అనితను ఎలా ఓదార్చాలో నాకు తెలియలేదు.

సుడిగాలిలో చిక్కుకున్న కాగితం ముక్కలా పాప శరీరం భయంతో కంపించి పోయింది.

ఎదురుగా బావ ఆవేశంతో ఊగిపో తున్నాడు.

చెంపలు ఎర్రటి కెంపు లయ్యాయి.

ముక్కుపుటాలు అదిరదిరి పడు తున్నాయి.

ఆ క్షణంలో అతని మనస్సు అగ్ని గుండంగా మారిందన్న విషయాన్ని అతని ముఖమే స్పష్టం చేస్తోంది.

నేను ధైర్యాన్ని కూడగట్టుకున్నాను.

"దా న్నలా చిత్రహింస ఎందుకు పెడతారు? ఒక్కసారే పీక నులిమి చంపే యండి! మీకు మనశ్శాంతి లభిస్తుంది!" అన్నాను ఆవేశంగా.

నా కళ్ళలో క్రమేపీ నీటి పొరలు అధికమయ్యాయి.

హృదయమంతా మాతృ ప్రేమతో నిండిపోయింది.

శరీరంలోని అణువణువులో ఆప్యాయత, అనురాగం, మమత తొంగి చూశాయి.

అనితను ఎత్తుకొని భుజాన వేసు కొన్నాను.

ఈ పరిస్థితికి నేను అంతులేని ఆవేదనను, సానుభూతిని చూపించటం చేత కాబోలు ఆ పసి హృదయం దుఃఖంతో తల్లడిల్లిపోయింది. భయంతో నా శరీ రాన్ని మరింత గట్టిగా కౌగలించుకొంది.

ఆ దృశ్యం చూసిన బావ అవమానం తోను, అసూయతోను మండిపడ్డాడు.

"ఆ మాత్రం దెబ్బలకే అదేం చావదులే! వీడి నుదుటికి గాయం తగి లింది. రక్తాన్ని తుడిచి పౌడర్ అద్దితే డాక్టర్ దగ్గరకు తీసుకు వెళతాను" అని అపహాసంగా అన్నాడు.

అనితను క్రిందకు దింపి బావ చేతు ల్లోంచి బుజ్జిని అందుకొన్నాను.

పమిటకొంగుతో వాడి ముఖాన కారు తున్న రక్తాన్ని తుడిచి, పౌడర్ అద్ది ఎత్తుకొన్నాను.

బట్టలు మార్చుకు వచ్చిన బావ విసురుగా నా చేతుల్లోంచి బుజ్జిని లాక్కొని పెద్ద పెద్ద అడుగులు వేసు కొంటూ వెళ్ళిపోయాడు.

బావ బయటకు వెళ్ళగానే అనిత— "అమ్మా!" అంటూ నా దగ్గరకు వచ్చేసింది.

దాన్ని భుజాన వేసుకొని వరండా లోకి వచ్చాను.

బావ వెళ్ళిన వైపే కాస్సేపు అచేత నంగా చూస్తూండిపోయాను.

సృష్టిలో కెల్ల విచిత్రమైనది మానవ హృదయం. ఏ క్షణంలో అది ప్రేమను చిందిస్తుందో, ఏ క్షణంలో అది ద్వేషాన్ని రగుల్చుతుందో అర్థం చేసుకోవటం సులభం కాదు.

బావ నాకు కొత్తవాడు కాదు. చిన్నప్పట్నుంచీ కలిసి మెలిసి పెరిగాం ఇద్దరమూ. అయినప్పటికీ ఒక్కొక్కసారి బావ అంతర్యం నాకు అంతుపట్టడం లేదు.

ఎన్ని తప్పులుచేసినా క్షమించగల అతని విశాల హృదయం, నేడు అనిత చేసిన చిన్నతప్పును ఎందుకు క్షమించలేక పోతూంది?

దీనికి కారణం ఏమిటి?

బావ మనస్తత్వంలో కలిగిన మార్పా? లేక కదులుతున్న కాలంలో కలిగిన మార్పా?

ఈ పసిదానిమీద అతని కెందు కంత పగ?

బుజ్జికి కొద్దిగా రక్తం కారితే విలవిల లాడిపోతున్న బావకు, అనితను వాతలు పడేలా చావు దెబ్బలు కొట్టడానికి చేతు లెలా వస్తున్నాయి?

బుజ్జి విషయంలో చూపిస్తున్న శ్రద్ధాశక్తులు, ఆందోళన అనిత విష యంలో ఎందుకు చూపించలేక పోతు న్నాడు?

'అనూ! నాకు వీళ్ళిద్దరూ రెండు కళ్ళలాంటి వారు. ఎవరికి కష్టం కలిగినా సహించలేను!' అని పిల్లలిద్దర్నీ అక్కున చేర్చుకొని ముద్దాడిన బావేనా ఇతను?

'పసి హృదయాలు చిగురుటాకుల కంటె సున్నితంగా ఉంటాయి, అనూ! ఏమాత్రం పెనుగాలి వీచినా అవి చిరిగి పోతాయి!' అని సర్వం తెలిసిన జ్ఞానిలా మాట్లాడిన బావేనా ఇతను?

కాదు.

బావ మారిపోయాడు.

అమృత కలశం లాంటి అతని హృదయం హాలాహలంతో నిండిపోయింది.

ఆప్యాయతను పంచి ఇచ్చే అతని మనస్సు విద్వేషాన్ని విరజిమ్ముతూంది.

ఆ నాటి బావ ...

• • •

"అనూ!" ఎంతో తియ్యగా ఉందా పిలుపు.

నా రెండు భుజాల మీద చేతులు వేసి తన వైపు తిప్పుకొన్నాడు బావ.

నా కళ్ళలో కనుపించిన నీటిని చూడ గానే నిశ్చేష్టు డయ్యాడు.

"అనూ! ఎందు కా కన్నీరు?" అంటూ వేళ్ళతో నా చెంపల మీదికి జారుతున్న కన్నీటి బిందువులను తుడిచాడు.

ఆ స్పర్శ నా కళ్ళలో మరింత నీటిని పోగుచేసింది.

"ఛీ! పిచ్చిపిల్లా! సంతోషంగా గడప వలసిన ఈ రాత్రిని దుఃఖమయం చేసు కొంటా వెందుకు?" అంటూ లాలసగా దగ్గరకు తీసుకోబోయాడు.

నేను బావ చేతుల్ని విడిపించుకొని నాలు గడుగులు ముందుకు వేశాను.

ఎంతో అందంగా అలంకరించబడి ఉన్న పందిరి మంచం కనిపించింది. అలంకరణార్థం ఉపయోగించిన మల్లె పూలు విచ్చి చూసి నవ్వినట్లనిపించింది.

తల వంచుకొని కిటికీ దగ్గరకు వెళ్ళి నిలుచున్నాను.

బావ నెమ్మదిగా నా వెనకే వచ్చాడు.

"అనూ! ఎందు కలా బాధపడు తున్నావ్?"


'బావా!' అంటూ ఏదో చెప్పబోయిన నా గొంతును బలవంతంగా నొక్కేసింది నా హృదయం.

"అనూ! జీవిత మనేది ఎంతో విలువైనది. భార్యభర్త లిద్దరూ ఒకరి నొకరు అర్థం చేసుకొని అరమరికలు లేకుండా సంసార రథాన్ని లాగగలిగిన నాడే జీవితాలు ధన్యమౌతాయి. మన భావి జీవిత సౌధానికి ఈ రేయి పునాది. ఈ సమయంలో మనసు ప్రశాంతంగా ఉండాలి. ఎటువంటి ఆవేదనకు చోటివ్వ కూడదు!" అన్నాడు, నా ముఖాన్ని తన వైపు తిప్పుకొంటూ.

"బావా! నా హృదయంలోని ఆవేదన నీ కర్థం కాదు! నీ కెలా చెప్పాలో కూడ తెలియని నిస్సహాయురాలిని."

"అనూ! శరీరానికి తగిలిన గాయానికి స్వస్థత చేకూరటం సులభం. కాని, మనస్సుకు తగిలిన గాయం మానా లంటే కదులుతున్న కాలమే సహక రించాలి. నీ జీవితంలో తగిలిన ఎదురు దెబ్బ భరింపరానిదన్న విషయం నాకు తెలుసు. కాని, హృదయాన్ని అదుపులో పెట్టుకొని భావి జీవితం గురించి ఆలో చించటం కంటె వేరే గత్యంతరం లేదు!"

"ఒకరితో చెప్పి సానుభూతిని పొందే



విషయం కాదు, బావా?" అంటూ అవమానంతో తల వంచుకొన్నాను.

"నీ బాధను అర్థం చేసుకోలేని జీవ హృదయుణ్ణి కాదు, అనూ! నీ వింతగా మనస్సులో మథన పడటానికి గల కారణం నాకు తెలుసు." విర్లిప్తంగా అన్నాడు బావ.

నేను ఉలిక్కిపడ్డాను.

బావ ముఖంలోకి ఆశ్చర్యంగా చూశాను.

సుడిగుండంలో చిక్కుకోబోతున్న విషయం తెలుసుకొన్న ప్రాణి హృదయంలా నా గుండె దడదడలాడింది.

తుఫాను వచ్చే ముందు ప్రశాంతత ఏర్పడినట్లుగా కొన్ని క్షణాలు మౌనంగా గడిచిపోయాయి.

"నీ ఆవేదనకు కారణం మీ క్లాసు మేట్ ..." బావ మాట పూర్తి కాకుండానే — "బావా!" అంటూ అరిచాను ఆవేశంగా.

"అతని పేరు వినటానికి నా హృదయం ప్రతిఘటిస్తోంది. మనసు విలువ తెలుసుకోలేని మూర్ఖుడతను! ఆడదాన్ని విలాస వస్తువుగా భావించే దుర్మార్గుడు ..." నా కంఠంలో ఉద్రేకం, ఉద్వేగం ఎక్కువ కాసాగాయి.

"అనూ! ఆవేశపడకు. మన చుట్టూ ఉన్న మనుష్యులంతా మంచివాళ్ళే నను కోవటం అవివేకం. ఎన్ని సుగుణాలున్నా, మానవులై పుట్టాక ప్రతి ఒక్కరిలోనూ ఏదో బలహీనత అజ్ఞాతంగా దాగి ఉంటూనే ఉంటుంది ..."

బావవైపు కన్నార్పకుండా చూశాను. ఆ కళ్ళలో అసహ్యం కాని, కోపం కాని కనపడటం లేదు.

అమాయకత్వానికి ప్రతిబింబంలా ఉంది అతని వదనం.

నా హృదయంలో దావాగ్నిలా రగులుతున్న విషయం బావ దృష్టికి ఎంతో చిన్న విషయంగా కనపడటం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

కాని, గత స్మృతులన్నీ అనుక్షణం [illegible]కు వస్తూ హృదయాన్ని చిత్రవధ చేస్తూంటే నేను బావతో ఎలా కాపురం చేయగలను? నా పట్ల చూపిస్తున్న ప్రేమాభిమానాలు బావ మనస్సులో కలకాలం ఉంటాయా?

[illegible]వదంతా పీడకలగా భావించి [illegible] విడనాడితే తప్ప నేను ముందుకు [illegible]

కాని, అటువంటి ఆత్మద్రోహానికి నేను సిద్ధపడగలనా?

[illegible] తుఫాను రేగిన సముద్రంలా నా హృదయం అల్లకల్లోలమైంది.

"బావా! నీ ప్రేమ విషయం నాకు తెలిసినందుకు బాధపడుతున్నావా?" ఓదార్పుగా అడిగాడు బావ.

ఆ మాటలు విన్న నేను స్థాణువులా నిలబడిపోయాను.

ఆ క్షణంలో బావ నా కంటికి దేవుడులా కనిపించాడు.

ఏ భర్త కూడా భార్యతో అలా పలికే దౌర్భాగ్యస్థితి రాకూడదని మనస్సులోనే అనుకొన్నాను.

"బావా! నీ మంచితనం నా హృదయాన్ని చిత్రహింస చేస్తూంది. మా అమ్మ నిన్ను పెంచి పెద్ద చేసినందుకు గాను నీ వ్యక్తిత్వాన్ని కూడా చంపుకొని ఈ విధంగా ఋణం తీర్చుకొంటున్నావా! మామయ్యకాని, అత్తయ్యకాని బ్రతికి ఉంటే ఇలా జరిగి ఉండేది కాదు. నీ మెడకు నేనొక గుదిబండలా తయారయ్యేదాన్ని కాదు! నీ మనస్సుకు కష్టం

కలిగేది కాదు ..." అంటూ కుప్పలా నేలమీద కూలిపోయాను.

బావ నన్ను లేవనెత్తుతూ, "అనూ! నీవు చాలా పొరపాటుగా అర్థం చేసుకొంటున్నావు. నా మనస్సుకు ఏ విధమైన క్షోభ లేదు. నా వ్యక్తిత్వాన్ని చంపుకొని నిన్ను వివాహం చేసుకొన్నానని నీ వెందుకు భావిస్తున్నావో అర్థం కావటంలేదు. నేను మనఃస్ఫూర్తిగా చెపుతున్నాను— చిన్నప్పట్నుంచీ నీ మీద ఏర్పరచుకొన్న ప్రేమను, అనురాగాన్ని పటిష్ఠం చేసుకోవటానికే నే నీ వివాహం చేసుకొన్నాను ..."

"అబద్ధం! నా మీద నీకు ఉన్నది ప్రేమ కాదు — జాలి! నా మీద నీవు ఏర్పరుచుకొన్నది 'అనురాగం కాదు— సానుభూతి! ఈ నా డిలా జరగటానికి కారణం కేవలం నీ మంచితనమే, బావా" అంటూ రెండు చేతుల మధ్య ముఖాన్ని దాచుకొని వెక్కివెక్కి ఏడ్చాను.

"ఈ నాడు నీ విలా భావించటంలో నీ తప్పేమీ లేదు! నా హృదయ మందిరంలో నీ రూపాన్ని ప్రతిష్ఠ చేసుకొని భావిజీవితం ఆనందమయం కావాలని నేను కన్న కలలను, నిన్ను అర్థాంగిని చేసుకోవాలనుకొన్న నా ఆశయాన్ని బయటపెట్టక పోవడం నా పొరపాటు. నీవు అమర్‌ను ప్రేమిస్తున్నా వన్న విషయం తెలిసినప్పుడు నా హృదయం ఎటువంటి రంపపు కోతకు గురైనదో నే నిప్పుడు చెప్పినా నీ కర్థంకాదు. అయినా నీ శ్రేయస్సుకోసం, నీ సంతృప్తి కోసం ఏమి చేయాలన్నా సిద్ధపడింది నా హృదయం. కాని, దురదృష్టవశాత్తు అనుకోని విధంగా నీ జీవితం మలుపు తిరిగింది. అనూ! నేను చేసినదల్లా ఒక్కటే నేరం — నీ అనుమతి తీసుకోకుండా ఈ పెళ్ళి నిశ్చయించటం!"

బావ స్వరం బాధతో గద్గదమైంది.

"నన్ను క్షమించు, బావా!" అంటూ అప్రయత్నంగా అతని పాదాల చెంత వాలిపోయాను.

బావ ప్రేమతో లేవనెత్తి తన హృదయానికి గాఢంగా హత్తుకొన్నాడు.

"అనూ! గతాన్ని మరిచిపో. నేటి నుండి నీ జీవితంలో నూతనాధ్యాయం ప్రారంభమైంది. కలకాలం మన జీవితాలో వసంతం తొంగిచూడాలని మన సారా కోరుకొంటున్నాను."

o o o

భుజాన ఉన్న పాప వెచ్చటి కన్నీరు శరీరానికి తగిలేసరికి గతమంతా కలలా కరిగిపోయింది,

అనిత ముఖంలోకి పరీక్షగా చూశాను.

## వ్యసనం

**జీవితంలో ఏదీ వ్యసనంగా పరిణమించకూడదు. అదే జీవితానికి ప్రధాన సూత్రం.**

—టెరెన్స్

---

ఏవో అస్పష్టమైన ఆవేదనా రేఖలు ముఖంలో గోచరిస్తున్నాయి.

అనుదినం తండ్రి చేతుల్లో చావు దెబ్బలు తినవలసి వస్తుందేమో నన్న భయం ఈ పసి హృదయాన్ని మంచు పొగలా ఆవరించింది.

ఆదర్శాల పేరిట ఏదో పెద్ద ఘన కార్యం చేస్తున్నామని ఆత్మ తృప్తి చెంది లోకం దృష్టిలో త్యాగమూర్తు లవుతారు కొందరు. కాని, తాము చేసిన త్యాగాల వలన రాబోయే పరిణామాలు ఎలా ఉంటాయో, ఎటువంటి కష్టనష్టాలకు తమ జీవితాలు గురవుతాయో ఆలోచించ లేరు వాళ్ళు.

ఆదిలో ఉన్న త్యాగబుద్ధి, విశాల సహృదయం సమస్యలు ఎదుర్కొన వలసి వచ్చినప్పుడు అవసరం అవుతాయని భావించటం వాళ్ళ కనీస ధర్మం కాదా?

మహా వాహినిలో చావు బ్రతుకుల మధ్య ఊగిసలాడుతున్న వ్యక్తికి ప్రాణ భిక్షను ప్రసాదించి, చివరకు సుడి గుండానికి బలిచేయడం మానవతా లక్షణమేనా?

అది పదిమందీ హర్షించే ఆదర్శం అవుతుందా?

అది మంచితనాన్ని ప్రతిబింబించేసే త్యాగం అవుతుందా?

కాలింగ్ బెల్ మోత వినిపించేసరికి అనితను మంచం మీద పడుకోబెట్టి తలుపుతీయటానికి వెళ్ళాను.

తలుపు తీసేసరికి శేఖర్ కనిపించాడు.

"ఆనంద్ ఇంకా రాలేదా?" అంటూ లోపలికి వచ్చాడు.

"లేదు, శేఖర్!" అన్నాను నేను.

శేఖర్ వచ్చి సోఫాలో కూర్చున్నాడు.

"పాపేం చేస్తోంది?"

"నిద్రపోతూంది!"

"ఏమిటి, అనూ? ఈ రోజు ఇల్లంతా మైల్డ్‌గా ఉంది. జూనియర్ ఆనంద్ ఇంట్లో లేడా?" నవ్వుతూ అడిగాడు.

నేను పెదాలమీదికి చిరునవ్వును తెచ్చుకొని, "ఇద్దరూ కలిసి బయటికెళ్ళారు" అన్నాను.

"ఏమైనా, ఆనంద్ అదృష్టవంతుడు, అనూ! ఇంటికి వస్తే కాస్త రిలీఫ్ దొరుకుతుంది!" అంటూ నా కళ్ళల్లోకి చూశాడు.

నేను తల వంచుకొని కూర్చున్నాను.

"నాకు మరీ బోర్ కొట్టేస్తోంది. పేషెంట్స్, రోగాలు, మందులు— పైగా ఇల్లు కూడా హాస్పిటల్‌కు పక్కనే కావటంతో ఏమాత్రం రిలీఫ్ ఉండటం లేదు!"

"హాస్పిటల్ పక్కనే ఇల్లు దొరకటం శేఖర్ అదృష్టం అని అప్పుడప్పుడూ ఆఫీసుకు వెళ్ళటానికి విసుగు పుట్టినప్పుడల్లా బావ అంటూంటారు" అన్నాను.

"క్వైట్ నాచురల్! ఎదుటి వ్యక్తి ఏదో సుఖపడిపోతున్నాడని వాపోవటం మానవ లక్షణం! తమ కున్నవాటితోనే సంతృప్తి చెందటం మనుష్యులందరికీ ఇంకా అలవాటు కాలేదు, అనూ!" టీపాయ్ మీదున్న ఇంగ్లీషు మాగజైన్ తీస్తూ అన్నాడు.

అంతలో బుజ్జి ఏడుపు వినిపించగానే గుమ్మం వైపు చూశాము.

బుజ్జిని ఓదారుస్తూ లోపలికి తీసుకు వచ్చాడు బావ.

"ఎంతసేపయింది వచ్చి?" అని పలకరించాడు శేఖర్‌ను.

"జస్ట్ ఇప్పుడే వచ్చాను, బావ్!" అంటూ మాగజైన్‌ను మూస్తూ బావ వైపు చూశాడు.

"మీ జూనియర్‌కు ఇప్పట్నుంచే షికార్లు అలవాటు చేస్తున్నావా?" అని అడుగుతూ బుజ్జిని అందుకోబోయాడు శేఖర్.

అసలే చిరాకుగా ఉన్నాడేమో, బుజ్జి గుక్కపట్టి ఏడ్చాడు.

నుదుటి మీదున్న ప్లాస్టర్‌ను చూడగానే, "అరె! వాట్ హాపెన్డ్?" అని ఆశ్చర్యంగా అడిగాడు శేఖర్.

"ఏదో చిన్న గాయం తగిలిందిలే!" అంటూ బుజ్జిని నా చేతికి అందించి శేఖర్ పక్కనే కూర్చున్నాడు బావ.

"మా ఇద్దరికీ టీ తీసుకురా, అనూ!" అని బావ అనేసరికి, నేను బుజ్జిని ఎత్తుకొని వంటగది వైపు నడిచాను.

## అనిత

"నాకేం తెలియదు! నే నేం చేయ లేదు!" అంటూ గట్టిగా అరిచాను.

"ఏమిటమ్మా, కలవరిస్తున్నావ్?" అంటూ అమ్మ నా తల నిమురుతూ అడిగింది.

మెల్లగా కళ్ళు విప్పాను.

ఎదురుగా అమ్మ.

"నేను బుజ్జిని కొట్టలే దమ్మా!"

"నీ వెందుకు కొడతా వమ్మా? మా పాప మంచిది కదూ? ఎవ్వర్నీ కొట్టదు!" అంటూ అమ్మ ముద్దు పెట్టుకొంది.

"బుజ్జి వచ్చాడా, అమ్మా?" అని అడిగాను.

"నాన్నగారి పక్కలో పడుకొన్నాడమ్మా! నువ్వు కూడా పడుకో, తల్లీ!"

"నిద్ర రావడంలే దమ్మా!"

"కళ్ళు మూసుకొని పడుకో, అనితా!" అంటూ జోకొట్టింది అమ్మ.

అమ్మ కళ్ళు ఎర్రగా ఉన్నాయి. నన్ను జోకొడుతూనే ఏదో ఆలోచిస్తూ ఉంది.

బహుశా నాన్నగారి గురించే ఆలోచిస్తుందేమో?

నాన్నగారు నన్ను కొడుతూంటే అమ్మ కూడా ఏడుస్తుంది.

అసలు దీనికంతటికీ కారణం బుజ్జి. వాడి అల్లరి రోజు రోజుకూ పెరిగిపోతూంది.

మెడమెట్లు ఎక్కవద్దని నేను చెబుతున్నా వినిపించుకోకుండా ఎక్కాడు.

వా డలా వెళుతూంటే నా కెంతో భయం వేసింది.

నేను కూడా వాడి వెనకాలే వెళ్ళాను.

నేను రావటం చూసి నవ్వుతూ మరింత తొందరగా మెట్లెక్కబోయాడు.

కాలు జారింది. నేను రెండు చేతులతో పట్టుకోకపోతే వాడు కింద పడిపోయే వాడు. అయినా, నుదుటిమీద వాడికి దెబ్బ తగిలింది.

నాన్నగా రప్పుడే ఆఫీసునుంచి వచ్చారు.

అమ్మ వంటింట్లో ఉంది.

బుజ్జి ఏడుపు మొదలెట్టాడు.

నాన్నగా రొచ్చి వాణ్ణి ఎత్తుకొన్నారు.

నా వైపు కోపంగా చూశారు.

నాకు భయంవేసింది.

"బుజ్జిని ఎందుకు కొట్టావ్?"

"నాకేమీ తెలియదు, నాన్నగారూ!"

నేను చెప్పేది వినిపించుకోలేదు నాన్నగారు.

నా వీపు మీద నాలుగు దెబ్బ లేశారు.

నాకు ఏడుపొచ్చింది.

గబుక్కున అమ్మ దగ్గరకు పరుగెత్తాను.

అమ్మ అన్నం వండుతూంది.

"ఏమిటమ్మా?" అని అడిగింది నన్ను చూడగానే.

"నాన్నగారు కొట్టారమ్మా!"

"ఎందుకమ్మా?"

"బుజ్జికి దెబ్బ తగిలిందని నన్నెలా కొట్టారో చూడు!" అంటూ వీపు చూపించాను.

'బుజ్జిని కొట్టావా నువ్వు?"

అమ్మ అలా అడుగుతూంటే నాకు ఏడుపు ఎక్కువైంది.

బుజ్జి అంటే నా కెంతో ఇష్టం. వా డెంత అల్లరిచేసినా, నాకు వాడిమీద కోపంలేదు. వాడంటే నా కెంతో ప్రేమ.

చిన్న చిన్న పెదాలు, బూరెల్లా ఉన్న బుగ్గలు, చక్రాల్లాంటి కళ్ళు — బుజ్జిని చూస్తూంటే నా కెంతో ముద్దొస్తాడు.

అలాంటి వాడిమీద నేను చేయి చేసుకొంటానా?

అమ్మ కూడా అలా ఎందు కను కొంటుంది?

“లేదమ్మా! నేను బుజ్జిని కొట్ట లేదు. మేడ మెట్లు ఎక్కబోయి కాలు జారి పడ్డాడు. నేను పట్టుకోకపోతే కింద పడిపోయేవాడు” అన్నాను.

అమ్మ నన్ను వెంటబెట్టుకొని నాన్న గారి దగ్గరకు వచ్చింది.

“దేనికండీ దాన్ని కొట్టారట?” అని నాన్నగారి నడిగింది.

నాన్నగారి కళ్ళు ఎర్రగా మండిపో తున్నాయి.

“ఆ దరిద్రపు ముఖం నీతో ఏం చెప్పింది?” అన్నారు కోపంగా.

“నిజానిజాలు తెలుసుకోకుండా దాని మీద చేయి చేసుకోవటం ఏమీ బాగా లేదు” అంది అమ్మ.

“నిజానిజాలు తెలుసుకోలేనంత పిచ్చి వాణ్ణి కాదు. నేను సమయానికి వచ్చాను


సబ్బు బిళ్ళలకంటె హోమకోల్ మెరుగైనదని మీకు తెలుసుగా. ఇప్పుడు, 5 నిముషాల ఈ పరీక్షతో, లిక్విడ్ సోపులలో హోమకోల్ మాత్రమే నిరపాయమైనదని తెలుస్తుంది చూడండి.


**ఇతర లిక్విడ్ సోపులు:**
కాస్త తడిచేసుకున్న మీ ఎడం చేతిలో, ఏ యితర లిక్విడ్ సోపునైనా కొద్ది చుక్కలు వేసుకొని, ఓ 5 నిముషాలపాటు సోపు చెయ్యంతా పాకేలా వేళ్ళతో రుద్దుకోండి. వెంటనే తడి ఆరిపోయినట్లుంటుంది. అలాంటి సోపులను ఎక్కువ కాలంగాని వాడితే వాటిలోని ఆమ్లపు పాళ్ళవల్ల దురదలు, మంట, చర్మం పగలటం సంభవించవచ్చు.




**హోమకోల్ లిక్విడ్ సోపు:**
అంతే చుక్కల హోమకోల్‌ను కాస్త తడిచేసుకున్న మీ కుడి చేతిలో వేసుకొని, ఓ 5 నిముషాలసేపు సోపు చెయ్యంతా పాకేలా వేళ్ళతో రుద్దుకోండి. ఆ వెంటనే మీరు గమనించేది, మెత్తగా మృదువయిన నురుగే నురుగు. చర్మంతో ఏవిధమైన చర్యలేని వెజిటబుల్ ఆయిల్‌తో తయారుకాబడిన ఈ హోమకోల్‌తో మాత్రం ఎలాంటి దుష్ఫలితాలు ఉండవు.




హోమకోల్‌ను డిస్పెన్సర్ నుండే వాడటం, వల్ల, అది కలుషితం కాదు, తద్వారా వ్యాధులు సంక్రమించవు, సోపు ఏమాత్రం వృధా కాదు. అంటే—హోమకోల్, సబ్బు బిళ్ళలకంటె ఎంతో పొదుపైనది, ఆరోగ్యకరమైనది అన్నమాటేగా మరి! హోమకోల్ తప్ప ఇతర లిక్విడ్ సోపులు అన్నీ, ధరలో చౌక అయినా, పై పరీక్షను బట్టి, తర్వాత మందులూ మాకులకయే ఖర్చు కలిపితే ఎంతో ఖరీదైనవి అయిపోతాయి. అంతేకాక వాటి వాడకం వల్ల శరీరంలోని ముఖ్యమైన నూనెలు ఇగిరిపోతాయి. ఆరోగ్యాన్ని చెరిపే ఈ రకం పొదుపులో ప్రయోజనం ఏమిటి?



అనేక విధాలుగా అనేక పనులకు ఉపయోగపడే హోమకోల్ స్నానానికి, తలంటుకు, ముఖము చేతులు కడుక్కోవానికి ఎంతో అనువైనది. 1947 నుండి మీ సేవచేస్తున్న హోమకోల్‌కు ఐఎస్ఐ మార్క్ ఉంది.

**అధునాతనంగా ఉండండి, ఖర్చు అని వెనుకాడకండి; హోమకోల్ సోపు వాడకం అనవసరపు ఖర్చు మాత్రం కాదు, ఎంతో ఆదా అవుతుంది.**

**నంద్ కిషోర్ ఖన్నా & సన్స్**
102, అరుణ్ చాంబర్స్, తార్‌దేవ్ రోడ్, బొంబాయి-34. ఫోన్ : 378060.
హెచ్ ఎస్-36ఎ, కైలాష్ కాలనీ మార్కెట్, న్యూ ఢిల్లీ 110 048.

SKYLARK-101

కాబట్టి సరిపోయింది. లేకపోతే వీణ్ణి చంపేసేది ఆ రాక్షసి.''

నాన్నగారు నన్ను 'రాక్షసి'అంటూంటే నాకు ఏడుపు ఎక్కువైంది. రాక్షసు లంటే చెడ్డవాళ్ళని మాస్టారు చెప్పారు. నేను చెడ్డదాన్నా? నాన్నగారు అలానే అనుకొంటున్నారు. కాని, అమ్మమాత్రం నన్ను ఎప్పుడూ మంచిపిల్ల అంటూ ముద్దు పెట్టుకొంటుంది. స్కూల్లో మాస్టారు కూడా నన్ను మంచిపిల్లే అంటారు. మరి నాన్నగారు ఇలా ఎందు కంటున్నారు?

''అదేగాని సమయానికి లేకపోతే వాడికి ఏ కాలో, చెయ్యో విరిగి ఉండేది.'' అమ్మ నిజం చెప్పేసింది.

బుజ్జి ఏడుస్తూ నాన్నగారి ముఖం లోకి చూశాడు.

''వీళ్ళంతా మనపాలిటి యమ దూతలు! ఏడవకురా!''

ఆ మాట వినేసరికి అమ్మకు కోపం వచ్చింది.

నాన్నగారిని ఏదో అనబోయింది.

కాని, అంతలోనే ఏడుస్తూ నన్ను ఎత్తుకొంది.

నేను ఏడుపు మానకపోవటం చూసి అమ్మే అంది: ''ఒక్కసారే పీక నులిమి చంపేయండి దాన్ని.''

అమ్మ నన్ను ఎత్తుకోవటం నాన్న గారికి కోపాన్ని తెప్పించింది.

బుజ్జిని డాక్టరు దగ్గరకు తీసుకు వెళతానని చెప్పారు.

అమ్మ నన్ను దింపేసి బుజ్జిని ఎత్తు కొంది. వాడి ముఖం మీద కారుతున్న రక్తాన్ని తుడిచి పౌడర్ అద్దింది. నాన్న గారు బుజ్జిని తీసుకొని బయటకు వెళ్ళి పోయారు.

అమ్మ నన్ను ఎత్తుకొని వరండాలోకి తీసుకెళ్ళింది.

అమ్మ భుజం మీద కళ్ళుమూసు కొని పడుకొన్నాను.

కాని, నాకు నిద్రరాలేదు.

బుజ్జి పుట్టక మునుపు నాన్నగారు నన్నెంతో ప్రేమగా చూసేవారు. నా కెప్పుడూ మిఠాయిలు, చాకలెట్లు తెచ్చే వారు. ఆఫీసునుంచి రాగానే నా దగ్గరకు వచ్చి ఎత్తుకొని ముద్దుపెట్టుకొనేవారు. నన్ను అప్పుడప్పుడు కార్లో ఎక్కించు కొని బజారు కూడా తీసుకు వెళ్ళేవారు.

అలాంటి నాన్నగారు ఎందు కిలా మారిపోయారు?

ఇప్పుడు నాన్నగారు ఆఫీసునుంచి రాగానే ఎదురెళ్ళితే, పలకరించకుండా బుజ్జి దగ్గరి కెళ్ళి ఎత్తుకుంటున్నారు. వాడికి బిస్కట్లు, చాకలెట్లు కూడా ఇస్తున్నారు.

**కోర్కెలు**

**మనిషి భౌతికంగా కోరేవి**
**నాలుగు: తిండి, బట్ట, నీడ,**
**సంగీతం-పోసీ జీవన సంగీతం.**

—బోస్

---

నాన్నగారు నాతో అసలు మాటాడ టమే లేదు.

నా ముఖం చూస్తేనే మహాపాపమట!

నా ముఖం అంత అసహ్యంగా ఉందా?

ఓ రోజున నేను నిలువుటద్దంలో నా ముఖం చూసుకొన్నాను.

నా కెంతో అందంగా ఉంది.

మా మాస్టారు కూడా నే నెంతో బాగుంటానని అంటారు.

డాక్టర్ మామయ్య కూడా నే నెంతో ముద్దొస్తున్నానని అమ్మతో చాలాసార్లు అన్నాడు.

మరి నాన్నగారికి నా ముఖం ఎందుకు బాగోలేదు.

నేను అద్దంలో చూసుకొని ఆలోచి స్తుండగా 'ఫట్' మని శబ్దమైంది.

నా గుండె ఝల్లుమంది.

అద్దంలో మధ్యగా గీత వచ్చింది.

వెనక్కి తిరిగి చూశాను.

బుజ్జి నవ్వుతున్నాడు. వాడి చేతిలో ఇనప గొట్టం ముక్క ఉంది. వా డింకా అద్దాన్ని కొడుతూనే ఉన్నాడు.

నేను వెంటనే వాడి చేతిలోని గొట్టాన్ని లాక్కొని దూరంగా విసిరాను.

బుజ్జి ఏడుస్తూ వెళ్ళిపోయాడు.

అద్దంలో నా ముఖం కనిపించగానే ఆశ్చర్యపోయాను.

దెయ్యంలా ఉన్నాను.

ఇంతకు ముందులా లేదు నా రూపం.

బహుశా నాన్నగారి కంటికి నేను ఇట్లానే కనిపిస్తున్నానేమో?

నా ముఖాన్ని చూసుకొంటే నాకే అసహ్యంవేస్తోంది.

ఆ అద్దంలో మరో బొమ్మ కూడా కనపడింది.

పరీక్షగా చూశాను.

చూడటానికి తమాషాగా ఉంది.

కొంచెం నాన్నగారి ముఖంలా ఉంది.

నాన్నగారి ముఖం అద్దంలోకి ఎలా వచ్చిందబ్బా? అనుకొంటూ వెనక్కి తిరిగాను.

వెనకాల నాన్నగారు నిలుచుని ఉన్నారు.

''ఆ అద్దాన్ని ఎందుకు పగల కొట్టావ్?''

నేను వెంటనే—''బాబు పగలకొట్టాడు, నాన్నగారూ?'' అన్నాను భయం భయంగా.

''తప్పుచేసింది కాక అబద్ధం కూడా చెబుతున్నావా?'' అంటూ నాన్నగారు బెల్టు తీసి నన్ను కొట్టారు.

ఆ రోజు అమ్మకూడా నాన్నగారితో పోట్లాడింది.

''చిన్నపిల్లను వాతలు తేలేలా కొట్ట డానికి మీకు చేతు లెలా వస్తున్నాయి?'' అని అడిగింది.

''ఇంట్లోని సమస్తవులన్నీ నాశనం చేయటానికే ఈ శనిదేవత పుట్టింది. ఛీ ఛీ! ఇది ఇల్లు కాదు ... నరకం'' అని విసుక్కున్నారు నాన్నగారు.

''మీరు చేతులారా దాన్ని దూరం చేసుకొంటున్నారు. దాని మీద మీ కెందు కంత పగ? అదేం పాపం చేసిం దని?'' అని అమ్మ గట్టిగా అడిగేసరికి నాన్నగారు అమ్మ చెంపమీద కొట్టారు.

అమ్మ ఏడుస్తూ నన్ను ఎత్తుకొని బయటకు తీసుకెళ్ళింది.

నాన్నగారు ఎప్పుడూ నన్ను కొట్టడం అమ్మకి కూడా ఇష్టంలేదు.

నేను ఏడుస్తూంటే అమ్మకు కూడా కళ్ళమ్మట నీళ్ళొస్తాయి.

నేను తప్పేమీ చేయకపోయినా, నాన్న గారు దెబ్బలు కొడుతున్నారు.

బుజ్జి ఎంత అల్లరిచేసినా నాణ్ణి ప్రేమగా చూస్తారు.

నా మూలంగా సుఖశాంతులు లేకుండా పోయాయని నాన్నగారు ఎన్నోసార్లు అన్నారు.

నాన్నగారికి నేను ఈ ఇంట్లో ఉండటం ఇష్టంలేదేమో?

ఆ మాట గుర్తుకు రాగానే నా కళ్ళ వెంట నీళ్ళొచ్చాయి.

గట్టిగా కళ్ళు మూసుకున్నాను.

అమ్మ నన్ను మంచం మీద ఎప్పుడు పడుకోబెట్టిందో నాకు తెలియదు.

అమ్మ వైపు చూశాను.

అమ్మ ఇంకా ఆలోచిస్తూనే ఉంది.

''అమ్మా!'' అని పిలిచాను.

''ఏమిటమ్మా?'' తల నిమురుతూ అడిగింది.

''నాన్నగారు న న్నెందుకు కొడుతున్నా రమ్మా?''

''రేపట్నుంచి కొట్టరమ్మా! నీవు మంచిదానివి కదూ? నిద్రపో!'' అంది.

నేను మాట్లాడలేదు.

''ని న్నెప్పుడూ కొట్టవద్దని నాన్న గారికి చెప్పాను. డాక్టర్ మామయ్య కూడా నాన్నగారితో చెప్పారు.''

అమ్మ అలా అంటుందేకాని, అమ్మ మాటను నాన్నగారు వింటారా?

డాక్టర్ మామయ్య కూడా చెప్పా డట. నిజమే! డాక్టర్ మామయ్యకు నాన్నగారు నన్ను కొడతారని తెలుసు.

ఒకసారి మామయ్యకు నేనే చెప్పాను. మామయ్య ఎంతో ఆశ్చర్యపోయాడు. అమ్మను పిలిచి నిజమేనా? అని అడిగాడు. అమ్మ సమాధానం చెప్పకుండా ఏడిచింది. నన్ను ముద్దుపెట్టుకొని, ''నువ్వేమీ దిగులు పడకు, పాపా! ఈ సారి మీ నాన్నతో కొట్టవద్దని చెపుతాను. నేను చెప్పాక కూడా నిన్ను కొడితే మీ నాన్నతో చెప్పి నిన్ను మా ఇంటికి తీసుకువెళతాను. మీ అత్తయ్య కూడా చాలా మంచిది'' అన్నాడు.

''అమ్మా! డాక్టర్ మామయ్య వచ్చాడా?'' అని అడిగాను.

''అవునమ్మా! నీవు నిద్రపోతున్నా వప్పుడు. నీ దగ్గరకు వచ్చి ముద్దు పెట్టుకొన్నాడు.''

డాక్టర్ మామయ్య నన్ను ముద్దు పెట్టుకొన్నాడని అమ్మ చెపుతూంటే నా కెంతో సంతోషం వేసింది.

డాక్టర్ మామయ్యకు నేనంటే చాలా ఇష్టం!

ఇంట్లోకి రాగానే నన్నెత్తుకుంటాడు.

బుజ్జికి మామయ్యంటే భయం. మామయ్య చేతులు చాచినా వాడు వెళ్ళడు.

''బుజ్జికంటె మా పాపే మంచిది!'' అంటూ మామయ్య నన్ను దగ్గరకు తీసుకొంటాడు.

మామయ్య మెడలో ఎప్పుడూ రబ్బరు గొట్టం వేలాడుతుంటుంది.

''అదేమిటి, మామయ్యా?'' అని అడిగితే, దాని పేరు ఏమిటో చెప్పాడు. దానితో రోగాలు తెలుసుకుంటారట.

''నీవు కూడా పెద్ద డాక్టరవ్వా లమ్మా!'' అంటూ ఆ రబ్బరు గొట్టాన్ని నా మెడకు తగిలించేవాడు.

''అనూ!''

నాన్నగారు పిలవగానే అమ్మ లేచి వెళ్ళింది.

మెల్లగా కళ్ళు మూసుకొన్నాను.

నాన్నగారి మాటలు వినబడుతున్నాయి.

అమ్మ కూడా గట్టిగానే మాట్లాడు తూంది.

నా మూలంగా అమ్మను కేకలే స్తున్నారేమో?

నే నీ ఇంట్లో లేకపోతే నాన్నగారికి అమ్మమీద కోపం ఉండదు. నామూలంగా అమ్మను దెబ్బలుకూడా కొడుతున్నారు. అసలు అమ్మకు కూడా నేను ఇంట్లో ఉండటం ఇష్టం లేదేమో? అలా అయితే నన్నంత ప్రేమగా ఎందుకు చూస్తుంది?

'దాన్ని పీక నులిమి చంపేయండి' అని అమ్మ నాన్నగారితో ఎందుకు చెప్పింది?

ఇటువంటి ఇంట్లో ఉండేదాని కంటే ఒక్కసారే చచ్చిపోవటమే మంచిది.

దూరంగా రైలు కూత వేసింది.

రైలు కింద పడితే మనుషులు చచ్చిపోతారట!

అమ్మో! చచ్చిపోవటమే!

నాన్నగారు దెబ్బలు కొడితేనే బాధగా ఉంటుంది కదా?

చచ్చిపోవటానికి ఎంత బాధ ఉంటుందో?

అమ్మ వచ్చి నా పక్కనే పడుకొంది.

అమ్మ కళ్ళలో నీళ్ళు వచ్చాయి.

నేను కూడా గట్టిగా కళ్ళుమూసుకొన్నాను.

నాకేం చేయాలో అర్థం కావటం లేదు.

మామూలుగా అందరికీ కష్టాలొచ్చాయి.

నే నీ ఇంట్లో లేకుండా వెళ్ళిపోతే నాన్నగారికి మనశ్శాంతి కలుగుతుంది.

కాని, ఎక్కడకు వెళ్ళాలి?

నాకు వెంటనే ఉపాయం తోచింది.

అమ్మ నిద్రపోయాక మెల్లగా లేచాను.

చప్పుడుచేయకుండా తలుపు తీశాను.

రోడ్డుమీదికి వచ్చి డాక్టర్ మామయ్య గారి ఇంటికి బయలుదేరాను.

## అమర్

పరుగులుతీస్తూ ప్రయాణం చేసిన రైలుబండి ప్లాట్‌ఫారం చేరి అలసట తీర్చుకొంటూంది.

కిటికీలోంచి బయటకు తొంగి చూశాను.

నేను చేరవలసిన ఊరు వచ్చేసింది.

మెల్లగా క్రిందికి దిగాను.

స్టేషన్లో పాసెంజర్లు తక్కువగానే ఉన్నారు.

రైల్లో నుంచి దిగిన వాళ్ళు కూడా ఎక్కువ లేరు.

ఇటువంటి మారుమూల పట్టణంలో పాసెంజర్లు లేనందుకు ఆశ్చర్యపడ వక్కరలే దనుకొన్నాను మనస్సులో.

ఈ ఊరు రావటం నా కిదే మొదటి సారి.

పరిసరాలను పరిశీలిస్తూ స్టేషన్ లోంచి బయటకు వచ్చాను.

ఏదైనా రిక్షాగాని, టాక్సీగాని కనిపిస్తుందేమోనని చుట్టూ చూశాను.

కనుచూపు మేరలో రిక్షా కనుపించ లేదు.

ఆశ్చర్యపోయాను.

సిమెంట్ బెంచీమీద చుట్ట కాల్చుకొంటూ కూర్చున్న వ్యక్తి దగ్గరి కెళ్ళి, "బాబూ! ఈ ఊళ్ళో రిక్షాలు లేవా?" అని అడిగాను.

"ఇయాల్టి లేతిరికాడినుంచి సమ్మె చేస్తున్నారయ్యా బాబూ!" అన్నాడు.

ఆ సమాధానం వినగానే నిరుత్సాహపడ్డాను.

చిరాకుకూడా కలిగింది.

ఇంతదూరం ప్రయాణంచేసి వచ్చాక ఈ కొద్ది దూరం కాలినడక నైనా వెళ్ళక తప్పదు.

నేను వస్తున్నట్లు శేఖర్‌కు ముందుగా తెలియజేస్తే స్టేషన్‌కు వచ్చేవాడు. కాని, విజయవాడ వచ్చాక కాని, ఇక్కడకు వెళ్ళి రావాలన్న కోరిక నాలో కలగలేదు.

అకస్మాత్తుగా ప్రయాణం ఏర్పాటు చేసుకోవటం వలన శేఖర్‌కు తెలియజేయటానికి వీలు కుదరలేదు.

జేబులోంచి శేఖర్ అడ్రెస్ తీసి చూశాను.

నాతోపాటు దిగిన పాసెంజర్‌ను పలకరించి, "బాబూ! హాస్పిటల్‌కు ఎటు పోవాలి?" అని అడిగాను.

అతను దారి చెప్పాడు.

మెల్లగా రోడ్డుమీదికి వచ్చాను.

రోడ్డు చాలా విశాలంగా ఉంది.

భారంగా అడుగులువేస్తూ గమ్యం లేని పాంథునిలా నడవసాగాను. జీవితంలో కూడ నేను గమ్యం తెలియని బాటసారిలానే ప్రయాణం చేస్తున్నాను. నా బ్రతుక్కి పరమార్థం, నా మనుగడకు ఓ సార్థకత కనిపించటం లేదు. భూమిమీద పుట్టాను కనక జీవిస్తున్నాను. జీవిస్తున్నాను కనక పరిస్థితుల ప్రభావానికి బానిసనై కాలప్రవాహం ఎటు లాక్కుపోతే అటు కొట్టుకు పోతున్నాను.

నన్ను నమ్ముకొన్నవాళ్ళను దగాచేసిన మోసగాణ్ణి.

జీవన సమరంలో తీవ్రంగా గాయపడిన సైనికుణ్ణి.

నేను అనూకి చేసిన ద్రోహం క్షమింపరానిది.

నే నలా ద్రోహిని కావటానికి కారణాలు చాలా ఉన్నాయి.


విధి. పరిస్థితులు. అన్నిటికీ మించి నా దురదృష్టం!

జీవన ప్రాంగణంలో అడుగు పెట్టిన తొలి రోజుల్లోనే నా హృదయసీమలో వసంతం కురిపించిన ప్రేమమూర్తి అనుపమ. ఆమె సాందికలో ఉన్న సంతృప్తి, మాధుర్యం నేను జీవితంలో మరిచిపోలేని మధుర స్మృతులు.

స్నేహానికి నిర్వచన మేమిటో, అనురాగానికి అంతరార్థ మేమిటో నాకు ఆమె సన్నిధిలోనే అర్థమైంది.

కాలేజీలో చదువుకునే రోజుల్లో అనుపమతో ఏర్పడిన పరిచయం నా దృక్పథాన్నే మార్చివేసింది.

ప్రేమలో ఉన్న అనుబంధం ఎలాంటిదో, అనురాగంలో ఉన్న ఔన్నత్యం



దప్పి    చిత్రం—మండల్ రెడ్డి కృష్ణారెడ్డి (రామచంద్రపురం)

ఎలాంటిదో, మమతలో ఉన్న మాధుర్యం ఎలాంటిదో నాకు చవిచూపించి, మహోన్నత జీవన సౌధాలకు రూపకల్పనచేసి, నా హృదయపు కోవెలలో తన పసిడి రూపాన్ని ప్రతిష్ఠచేసి, నా కోసం సర్వస్వం విడనాడటానికి కూడా సిద్ధపడిన ఆ ప్రేమమూర్తికి, ఆ అనురాగ సుధకు తీరని అన్యాయం చేశాను.

ఆ నాటి సంఘటన సంవత్సరాలు గడిచినా ఇంకా కళ్ళముందు మెదులుతూనే ఉంది.

నేను,అనుపమ కలిసి సముద్రతీరంలో కూర్చుని ఎంతసేపు కబుర్లు చెప్పుకొన్నాం.

ఉవ్వెత్తున లేచి తీరం చేరుతున్న కెరటాల్లా శతకోటి మధుర భావ పరంపరలు మా హృదయాల్లో గిలిగింతలు పెట్టాయి.

భవిష్యత్తును గురించి బంగారు కలలు కన్నాం. నా మీద ఆమెకు ఎటువంటి నమ్మకం ఉందో పరీక్షించాలనే ఉద్దేశ్యంతో—"అనూ! ఒక వేళ మా నాన్నగారు ఈ పెళ్ళికి ఒప్పుకోకపోతే నీ వేం చేస్తావ్?" అని అడిగాను.

అనుపమ అతి సామాన్యంగా జవాబిచ్చింది.

"నేను ఆత్మహత్య చేసుకుంటా ననుకున్నావా? నెవర్! డైరెక్ట్‌గా మీ నాన్నగారి దగ్గరకు వచ్చేసి ఎదిరించి నా జీవిత భాగస్వామిని చేజిక్కించుకొంటాను."

ఆమె మాటలకు నాకు నవ్వొచ్చింది.

"ఎందుకలా నవ్వుతావ్? నా కామాత్రం సామర్థ్యం లేదంటావా?" అని అడిగింది, కళ్ళను గుండ్రంగా తిప్పుతూ.

"సారీ. అనూ! నీ కా అదృష్టాన్ని కలిగించ లేని దురదృష్టవంతుడు మా నాన్న!" అన్నాను.

అనుపమ ఆశ్చర్యంగా నా వైపు చూసింది.

"నిజం, అనూ! మా నాన్న కన్న కొడుకు కోరికను కాదనే కఠిన హృదయుడు కాదు. మన ప్రేమ వ్యవహారం నాన్నగారికి చెప్పేశాను. ఆయన అంగీకరించారు" అన్నాను. ఆ క్షణంలో అనుపమ కళ్ళలో వేయి దీపాల కాంతి వెల్లివిరిసింది.

ఆనందాన్ని పట్టలేక నా చేతిని తన కుడి చేతిలోకి తీసుకుని సున్నితంగా ముద్దు పెట్టుకుని, "యు ఆర్ వెరీ లకీ!" అంది.

నా చేతిని ఆమె పెదవులు చింత

కేవలం నా నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవటం కోసం, నేను చేసిన తప్పుకు క్షమాపణ చెప్పుకోవటం కోసం ఇన్నేళ్ళ తరవాత ఆమె దగ్గరకు వెళ్ళడం భావ్యమేనా? నిశ్చలంగా వాహినిలా సాగిపోతున్న ఆమె జీవితంలో ఈ తరుణంలో సుడిగుండంలా నేను ప్రవేశించి అల్లకల్లోల పరిస్థితులకు అవకాశం ఇవ్వటం న్యాయమేనా? గతాన్ని గుర్తు చేసి ఆమె మనస్సును బాధ పెట్టడం నాకు ధర్మమేనా?

కాని, ఆమెను చూడాలనే తపన, కాంక్ష నా హృదయాన్ని చిత్రహింస చేస్తున్నాయి.

నన్ను చూస్తే అనుపమ క్షమిస్తుందా?

లేదు.

క్షమించదు.

క్షమించలేదు.

ఇంత కాలంగా ఆమె హృదయంలో నా పట్ల పెంచుకున్న కక్ష, ద్వేషం నన్ను చూడగానే బుసలు కొడతాయి. నిత్యమూ చిరునవ్వును అందిస్తూ, అనురాగ పూరిత స్వరంతో నన్ను పలకరించిన అనుపమను ఈ రూపంలో నేను చూడగలనా?

ఆమె ముఖంలో నా మీద ఏర్పడిన అసహ్యం చూసి నేను తట్టుకో గలనా?

ఎన్నో ప్రశ్నలు కుమ్మరి పురుగుల్లా చేరి నా మనస్సును తొలిచేస్తున్నాయి.

శరీరంలో సత్తువ సన్నగిల్లుతూంది.

అడుగులు భారంగా పడుతున్నాయి.

తల ఎత్తి రోడ్డు మీదికి చూశాను.

నేను చేరవలసిన గమ్యం చేరువలోనే ఉన్నట్లనిపించింది. ఈ సమయంలో నేను రావటం శేఖర్‌కు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

అనుపమను నేను మరిచి పోలేదన్న విషయం శేఖర్‌కు తెలుసు! అయినా, అనుపమను చూడాలని ఉందన్న నా కోరికను వాడితో చెప్పేదెలా?

చెబితే వా డెలా భావిస్తాడో?

శేఖర్ విషయం ఎలా ఉన్నా, ఆనంద్ నా రాకను హర్షిస్తాడా? ఒక్కసారే వెలుగు తగిలేసరికి నా కళ్ళు జిగేలు మన్నాయి. ఆలోచనలన్నీ చెదిరిపోయాయి.

కాస్సేపు రోడ్డంతా మసక మసకగా కనిపించింది.

కళ్ళు నులుముకొని చూశాను.

దూరంగా ఓ లారీ వస్తూంది.

ఆ లారీ లైట్ల వెలుగులో రోడ్డు మత్తుగా నిద్ర పోతున్న కాలసర్పంలా కనిపించింది.

అకస్మాత్తుగా నా దృష్టి ఆ రోడ్డు మీద నడుస్తున్న ఆకారం మీద పడింది.

ఆశ్చర్యపోయాను.

పరిసరాలను లక్ష్య పెట్టకుండా, నిశ్చలంగా, నిర్భయంగా తల వంచకుని నడుస్తున్న ఆ ఆకారం నా వైపే నడిచి వస్తూంది. రోడ్డు మధ్యగా నడుస్తూంది.

నాలుగు రోడ్ల కూడలికి వచ్చాను.

వెనుకనుండి తరుముకు వస్తున్న లారీ.

నిర్భయంగా నడిచి వస్తున్న ఆ ఆకారం.

ఏం జరుగ బోతుందో ఊహించిన నేను శక్తివంతా కూడ గట్టుకుని పరుగున వెళ్ళి ఆ ఆకారాన్ని పక్కకు తోశాను.

అంతే.

కాలు జారి రోడ్డుమీద పడ్డాను.

నా కళ్ళకు బైర్లు కమ్మాయి.

మెదడు మొద్దుబారి పోయింది.

ఆ తరవాత ఏం జరిగిందో నాకు తెలియదు.

## ఆనంద్

"ఏమండీ! ఏమండీ!" అంటూ అనుపమ చేయి తట్టి లేపేసరికి నిసుగ్గా కళ్ళు విప్పాను.

ఎదురుగా అనుపమ శోకదేవతలా కనిపించింది.

నల్లటి కళ్ళలో ఎర్రటి జీరలు ఏర్పడ్డాయి.

కనురెప్పల కింద కన్నీరు చారికలు కట్టింది.

మధ్యాహ్నపు ఎండలో వడిలి పోయిన ఎర్ర కలువల్లా ఉన్నాయి ఆమె చెక్కిళ్ళు.

"ఏమిటి, అనూ, ఏం జరిగింది?" అంటూ ప్రశ్నిస్తూనే లేచి కూర్చున్నాను.

ఆమెలో దుఃఖం పొంగి పొర్లింది.

"అనిత కనపడటం లేదండీ!" అంది వణుకుతున్న కంఠంతో.

నేను కొన్ని క్షణాల పాటు ఆశ్చర్య పోయాను.

ఆమె కళ్ళవెంట కారుతున్న అశ్రువులు చెంపల మీదుగా జారి కింద పడు తున్నాయి.

నేను మెల్లగా మంచం మీది నుండి లేచాను.

"ఇంట్లోను, దొడ్లోను వెతికావా?"

"అంతా వెతికాను! ఎక్కడా కనిపించ లేదండి!" అంది అనుపమ, ఉబికి వస్తున్న దుఃఖాన్ని అదుపులో పెట్టుకుంటూ.

నేను లైట్లు వేసి ఇల్లంతా వెతికాను. దొడ్లోకూడా వెతికాను. కాని, ఎక్కడా అనిత కనిపించ లేదు. అంత అకస్మాత్తుగా అనిత ఎక్కడకు వెళ్ళి ఉంటుందో నేను ఊహించ లేకపోయాను.

అనుపమ నా దగ్గరకు వచ్చి, "వెళ్ళి రండి." నా అనిత ఎక్కడికి వెళ్ళిందో చూసిరండి" అంటూ కంగారుగా కేకలు పెట్టసాగింది.

> వ్యక్తిత్వహననం
>
> **ఒక మనిషిని హత్య చేయడంకన్నా ఒకరి వ్యక్తిత్వాన్ని హత్య చేయడం దారుణం. అందుకే కత్తికన్నా నాలుక పదునైంది అంటారు.**
>
> —బ్రయన్ ఎడ్వర్డ్

"అనూ! అనవసరంగా కంగారు పడబోకు. అలా కేకలు పెట్టడం వలన ప్రయోజనం లేదు. నిదానంగా ఆలోచించు! ఈ సమయంలో అనిత బయటకు వెళ్ళవలసిన అవసరం ఏముంటుంది?" అంటూ పక్కనే ఉన్న కుర్చీలో కూర్చుండి పోయాను.

"నేను చూసేసరికి వీధి తలుపు తీసే ఉందండి. అది బయటి కెళ్ళిపోయింది!" ఏడుస్తూనే అంది అనూ.

నేను ఆలోచిస్తూ మౌనంగా ఉండి పోయాను.

"మీ రిలా ఆలోచిస్తూ కూర్చుంటే మన చిన్నారి తల్లి దక్కదు!" అంటూ వెక్కి వెక్కి ఏడిచింది అనూ.

"ఈ అర్ధరాత్రి సమయంలో ఎక్కడకు వెళ్ళిందని వెతుకుతాం, అనూ!"

నే నలా అనటం ఆమెకు బాధ కలిగిస్తుం దనే విషయం నాకు తెలుసు.

అనుపమ తోక తొక్కిన త్రాచులా మారింది.

ముఖం కోపంతో కందగడ్డలా మారి పోయింది.

పూనకం వచ్చిన మనిషిలా శరీరం ఊగసాగింది.

"కనపడకుండా పోయింది బుజ్జి అయితే, మీ రిలా మాట్లాడే వాళ్ళా? అనిత ఈ ఇంట్లో ఉండటం మీ కిష్టం లేదు. అందుచేతనే అది ఇల్లు వదిలి వెళ్ళిపోయిందని తెలిసికూడా మౌనంగా కూర్చున్నారు."

"అనూ! అనవసరంగా ఆవేశపడకు!"

"ఒక పక్క పిల్ల కనపడక నే నేడుస్తుంటే ఆవేశ పడకని సలహా ఇస్తున్న మీ మనస్తత్వం నాకు అర్థం కావటం లేదు. మీ రెలాంటి వారో, మీ మనస్సులో ఉన్నదేమిటో నేను తెలుసుకో లేక పోయినా, అభం శుభం తెలియని ఆ పసిది తెలుసుకుంది. ఈ ఇంట్లో మీరు సృష్టించిన నరకానికి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవటానికే వెళ్ళి ఉంటుంది. ఈ పాటికి ఏ రైలు క్రిందో .. ." మాట పూర్తి చేయలేక అలానే కుప్పలా కూలిపోయింది అనుపమ.

నేను కుర్చీలోంచి లేచి అనుపమను లేవనెత్తి మంచం దగ్గరకు నడిపించుకు వెళ్ళాను.

"నీవు విశ్రాంతి తీసుకో, అనూ!"

"లేదు, నాకు విశ్రాంతి లేదు. నా అనిత ఎక్కడకు వెళ్ళిందో వెతకాలి. నన్ను వదలండి." అంటూ నన్ను వదిలించుకుని వెళ్ళబోయింది.

"అనూ! అనవసరంగా కంగారు పడి మనసును పాడు చేసుకోకు. అనిత ఎక్కడ ఉన్నా నేను తీసుకు వస్తాను." అంటూ ఆమెను మంచం మీద కూర్చో బెట్టాను. నా వైపు నమ్మలేనట్లుగా చూసింది.

నేను గబగబ డ్రెస్ మార్చుకుని గారేజ్‌లోని కారును బయటకు తీశాను.

కారు బయటకు రాగానే గేటు వేసి కొన్ని క్షణాల పాటు నా వైపే చూస్తూ నిలిచి పోయింది అనుపమ.

ఆమె కళ్ళ వెంట అశ్రుధారలు ఇంకా ప్రవహిస్తూనే ఉన్నాయి.

అనిత పట్ల ఆమె ఎంత ప్రేమను, మమకారాన్ని పెంచుకుందో తెలుసుకోవటానికి ఆమె కన్నీటి ధారలే సాక్ష్యం.

కారు స్టార్టు చేశాను.

రోడ్డు మీద వేగంగా పరుగులు తీస్తూంది కారు. అంతకంటే వేగంగా నా మనస్సులో ఆలోచనలు పరుగులు తీస్తున్నాయి.

అనుపమ మనస్తత్వం ఎలాంటిదో నాకు చిన్నప్పట్నుంచీ తెలుసు. ఏ చిన్న కష్టం కలిగినా భరించలేని అతి సున్నితమైన మనస్సు ఆమెది. ఒక్కొక్కసారి అటువంటి మనస్తత్వాలే విధి పెట్టిన పరీక్షలకు గురి అవుతూంటాయి. సరిగ్గా అనుపమ విషయంలోకూడా అలానే జరిగింది. హృదయ పూర్వకంగా ప్రేమించిన వ్యక్తి ఆమెను మోసగించాడు. భవిష్యత్తు గురించి బంగారు కలలు కంటున్న ఆమె హృదయాని కది తీరని సంక్షోభం. ఆ ఎదురు దెబ్బకు తట్టుకొనే ఆత్మస్థైర్యం ఆమెకు ఉంటుందని ఎవ్వరమూ ఊహించ లేక పోయాం.

అమర్ అంతు తెలియకుండా వెళ్ళి పోవటంతో అనుపమ దాదాపు పిచ్చిదానిలా తయారయింది. ఎడతెరిపి లేని ఆలోచనలతో మానసికంగా క్రుంగి పోయింది. ఎప్పుడూ పరధ్యానంగా ఉంటూ, అన్నపానాలను మానేసి ముభావంగా ఉండ సాగింది. అత్తయ్య, మామయ్య ఆమె దుఃస్థితికి ఎంతో భయపడ్డారు. పెద్దపులి లాంటి మామయ్యకూడా కూతురు ప్రవర్తనకు క్రుంగి పోయాడు. అత్తయ్య ఆవేదనకు అంతు లేదు. అనుపమ ప్రేమ వ్యవహారం అప్పటికే చాలా మందికి

తెలిసిపోయింది. ఆ సమయంలో అత్తయ్య నా సహాయాన్ని కోరింది.

అత్తయ్య కోరిన కోర్కెను కాదనలేక పోయాను. అందుకు కారణాలు చాలా ఉన్నాయి.

అన్నిటికంటే ముఖ్యమైనది అత్తయ్యకు నేను ఋణపడి ఉండటం! చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన నన్ను అత్తయ్య చేరదీసి ఎమ్. ఎ. వరకు చదువు చెప్పించింది. అత్తయ్యే నన్ను చేరదియ్యక పోతే సంఘంలో నా స్థానం ఎలా ఉండేదో ఊహించుకోవటానికే భయం వేస్తోంది. కేవలం అత్తయ్య చేసిన సహాయానికి ప్రతిఫలం తీర్చుకోవటానికే నేను అనూను వివాహం చేసుకున్నానని చెబితే నా వ్యక్తిత్వం దెబ్బ తినవచ్చు. అనూను వివాహం చేసుకోవటానికి ప్రబలమైన కారణం ఇంకోటి ఉంది.

నా మనో మందిరంలో ఎప్పట్నుంచో ఆమె రూపును ప్రతిష్ఠ చేసుకోవటం.

మనస్సులో ఉన్న భావాల్ని ఒక్కొక్క సారి వెలికి చెప్పలేని పిరికివాణ్ణి నేను. అందుకనే నేను ప్రేమిస్తున్న విషయాన్ని అనుపమకు ఎప్పుడూ చెప్పలేదు. శోభనం నాటి రాత్రి కంట తడి పెట్టుకున్న అనుపమకు ప్రేమ విషయాన్ని చెప్పగానే ఎంతో ఆశ్చర్యపోయింది. నేనామెను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నానన్న నిజం తెలిసినప్పుడు ఆమె హృదయం నా పట్ల అభిమానం తోను, ప్రేమ తోను నిండి పోయింది.

విశాలమైన నా బాహువుల్లో గువ్వలా ఒదిగి పోయింది.

ఎదురుగా హెడ్ లైట్ల కాంతి కారు మీద పడగానే ఆలోచనలకు స్వస్తి చెప్పి కారును పక్కకు తోశాను.

ఆలోచనల్లో పడి కారు ఎక్కడికి వెళుతూందో కూడా గమనించ లేక పోయాను.

ఓ సారి రోడ్డు మీదికి దృష్టి సారించాను.

ఈ చీకట్లో అనిత ఎక్కడ ఉంటుందని వెతకాలి? అనుపమ మాటలు గుర్తుకు రాగానే కారును వెనక్కి తిప్పి రైల్వే స్టేషన్ వైపు పోనిచ్చాను. అనిత అర్ధ రాత్రి పూట ఇల్లు వదిలి వెళ్ళిపోవటానికి కారణం నేనేనా?

ఆ చిన్ని మనస్సులో ఆ కోరిక ఉద్భవించటానికి మూలకారణం నా ప్రవర్తనేనా?

మమతానురాగాల వెలుగు కోసం అనిత దీపం పురుగులా అగ్ని గుండం లాంటి నా హృదయం చుట్టూ పరిభ్రమిస్తోంది. బుజ్జి మీద చూపిస్తున్న ప్రేమానురాగాలలో వందో వంతైనా ఆ పిల్ల మీద చూపించలేకపోతున్నాను.

చీటికి మాటికి అకారణంగా దాని మీద చేయి చేసుకోవటం అలవాటయింది నాకు.

ఈర్ష్యాద్వేషాలకు ఆలవాలమైన నా హృదయం పాపను కన్నబిడ్డలా ఆదరించలేకపోతూంది.

మానవత్వమే మరిచిపోయి పశువులా ప్రవర్తిస్తున్నాను.

నా హృదయంలో చెలరేగిన సంక్షోభం దావాగ్నిలా నన్నెలా దహించి వేస్తుందో అనుపమకు అర్థం కాదు. అనిత నిర్దోషి కావచ్చు.

వ్యక్తిగతంగా ఆ పిల్ల ఏ నేరానికి బాధ్యురాలు కాకపోవచ్చు. అయినా, ఆమెను ఆదరించలేకపోతున్నాను.

పూర్వపు ప్రేమను చూపించలేక పోతున్నాను.

దీనికి కారణం ఏమిటి?

అది నా ఆత్మకు మాత్రమే తెలుసు.

ఆ రోజు శ్రావణ పౌర్ణమి.

అనుపమ స్నేహితురాలి ఇంటికి పేరంటానికి వెళ్ళింది. ఆఫీసు నుంచి ఇంటికి వచ్చి వాలు కుర్చీలో కూర్చుని కాస్సేపు విశ్రాంతి తీసుకున్నాను. టీపాయ్ మీదున్న మాగజైన్‌ను అందుకో బోయేసరికి తాళం చేతులు కింద పడ్డాయి. అనుపమ తాళం చేతులు మరిచిపోయి వెళ్ళిందన్న విషయం అర్థమైంది.

ఆ సమయంలో నా మనస్సులో కలిగేని వింత కోరికే అనిత భవిష్యత్తులో అగ్ని వర్షాన్ని కురిపించటానికిగల కారణం. ఎంత అదుపులో పెట్టుకుందామన్నా మనస్సుకు సాధ్యం కాలేదు.

మెల్లగా అనుపమ గదిలోకి వెళ్ళి ఐరన్ సేఫ్ తెరిచాను. రంగు రంగుల చీరెలు, చిన్న చిన్న గౌనులు నన్ను చేస్తున్న పనిని చూసి వెక్కిరించాయి.

నిరాశ చెందిన నా కళ్ళకు సేఫ్టీ లాకర్ కనిపించింది.

గబగబా తాళం తీశాను.

అందులో ఉన్న డైరీ మీద నా దృష్టి నిలిచింది.

నాలో ఉత్సాహం అధికమైంది.

డైరీను బయటకు తీసి పేజీలు తిప్పాను.

ఒక్కొక్క పేజీ ఒక్కొక్క శూలమై నా హృదయాన్ని గాయ పరిచింది. భూమ్యాకాశాలు ఏకమై పోతున్నట్టు, నేను అందని అగాధంలోకి పడిపోతున్నట్టు భయంకరమైన అనుభూతిని పొందాను. బయట గేటు తీసిన చప్పుడు కావటంతో కిటికీ లోంచి తొంగి చూశాను.

అనుపమ వస్తూందన్న విషయం గ్రహించి కంగారు పడుతూ డైరీను యథాస్థానంలో ఉంచి సేఫ్ మూసేసి హాల్లోకి వచ్చేశాను. ఎదురుగా అనుపమ నిల్చున్న ఉంది.

అనుపమను చూడగానే మొట్ట మొదటి సారిగా ఆమె పై అసహ్యం కలిగింది నాకు.

ఆమె ముఖం ఆ క్షణంలో రాత్రంతా పక్కలో నలిగిపోయిన మల్లెపువ్వులాగ కనిపించింది నా కంటికి.

ఆమె పక్కనే ఉన్న అనితను చూడ గానే నాకు చెప్పలేనంత ఏహ్యాభావం కలిగింది.

ఆ నాటి నుండి నా మనస్సుకు శాంతి, సౌఖ్యాలు లేవు.

నాలో యుక్తాయుక్త విచక్షణా జ్ఞానం నశించింది. మంచితనం అంతరించింది. హృదయం సంకుచితం కాసాగింది. క్షమ, జాలి రూపు మాశాయి. ఈర్ష్య, అసూయ, ద్వేషం నా హృదయంలో గూడు కట్టుకున్నాయి.

నా హృదయంలో ఏర్పడిన మార్పును అనూకు తెలియ నివ్వకూడదని ఎన్ని విధాల జాగ్రత్త పడినా, అప్రయత్నంగా రాత్రి నోరు జారాను.

"మీకు దణ్ణం పెడతా! కారణం లేకుండా దాన్ని హింస పెట్టకండి. మీకెమైనా కసి ఉంటే నా మీద అర్చుకోండి. దాని హృదయంలో ఆవేదన కలిగించి అగ్ని పర్వతాలను సృష్టించకండి. దాన్ని కన్న బిడ్డలా ఆదరించండి!" అంటూ రాత్రి నిద్రపోయే ముందు అనూ కంట తడి పెట్టుకుంది.

"అనూ! నా మనస్సులో చెలరేగు తున్న సంఘర్షణ నీ కర్థం కాదు. అని తను కన్న బిడ్డలా ఆదరించటం అసంభవం. అది నీ బిడ్డ! ఓ క్రూర నైతిక పతనానికి కారకుడైన వంచకుని రక్తాన్ని పంచుకు పుట్టిన బిడ్డ!'

"బావా!" గది ప్రతిధ్వనించేలా అరిచింది అనూ.

నేను మౌనంగా నా గదిలోకి వెళ్ళి మంచం మీద వాలి పోయాను.

"కాపాడండి! కాపాడండి!" అన్న కేకలు వినిపించగానే నా ఆలోచనలు చెదిరి పోయాయి. [illegible]

ఓ వ [illegible] ఒక [illegible] గా నా కారుకు అడ్డుగా నిలుచుని 'చూడండి, బాబూ, మా మనుమరాలికి [illegible] వచ్చింది. చాలా ప్రమాద పరిస్థితిలో ఉంది. దాన్ని హాస్పిటల్‌కు చేర్చి పుణ్యం కట్టుకోండి" అని దీనంగా ప్రార్థించాడు చేతులెత్తి.

నేను కాదనలేకపోయాను.

[illegible] పిల్లను భుజాన వేసుకుని ఓ స్త్రీ వచ్చింది. ఆమె వెనక ఇద్దరు ముగ్గురు మగవాళ్ళున్నారు.

బాక్ డోర్ తీసుకుని కారెక్కారు.

కారు వేగాన్ని పెంచి హాస్పిటల్ వైపు పోనిచ్చాను.

దారి పొడుగునా ఆ స్త్రీ ఏడుస్తూనే ఉంది.

బహుశా, ఆ పాపకు తల్లేమో?

మరో అయిదు నిమిషాల్లో హాస్పిటల్ చేరుకుంది కారు.

నాకు కృతజ్ఞతలు చెప్పుకుని, అందరూ క్రిందికి దిగారు.

కారును వెనక్కి తిప్పి బయటకు రాబోతుండగా శేఖర్ ఎదురు వచ్చాడు.

ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే అతని ముఖంలో ఆందోళన, ఆలపట చోటు చేసుకున్నాయి.

మనిషి చాలా నీరసంగా ఉన్నాడు.

నన్ను చూడగానే, "ఆనంద్!" అని పిలిచాడు.

కారును స్లో చేసి, "నైట్ డ్యూటీ ఉందా?" అని అడిగాను.

నా ప్రశ్నకు సమాధానం చెప్పకుండానే డోర్‌ను తెరిచి, "ఆనంద్! సమయానికి వచ్చావు. నీవు నాకో సహాయం చేయాలి, ప్లీజ్!" అన్నాడు.

"వాట్ కెన్ ఐ డు ఫర్ యు?" అని అడిగాను, కార్ లోంచి దిగుతూ.

"స్నేహితుడుగా నేను అడగటం లేదు. డాక్టర్‌గా నిన్ను అర్థిస్తున్నాను. ఐ వాంట్ సమ్ డొనేషన్ ఆఫ్ బ్లడ్ ఫ్రమ్ యు" అన్నాడు నా చేతులు పుచ్చుకుంటూ.

నేను ఆశ్చర్యంగా అతని వైపు చూశాను.

"ప్లీజ్! ఆనంద్! ప్రాణాపాయస్థితిలో ఉన్న వ్యక్తికి ప్రాణదానం చేసిన వాడివి అవుతావు. ఆ గ్రూప్‌కు సంబంధించిన బ్లడ్ ఇక్కడ బ్లడ్ బాంక్‌లో స్టాక్ లేదు. ఐ నో దట్ యువర్ బ్లడ్ బిలాంగ్స్ టు దట్ గ్రూప్. . ."

ఎప్పుడూ ఏదీ అర్థించని శేఖర్ ఈ నాడు ఆవేదనా పూరిత హృదయంతో నన్ను అర్థిస్తూంటే ఏం చేయాలో అర్థం కాలేదు. నేను అర్ధరాత్రి పూట బయటకు రావటానికి గల కారణాన్ని శేఖర్‌కు చెప్పవలసిన పరిస్థితి కలిగినా, అలా చెప్పటానికి నాకు మనస్కరించ లేదు.

అనిత ఇంట్లోంచి వెళ్ళిపోయిందన్న నిజాన్ని శేఖర్‌కు చెబితే అత నెలా భావిస్తాడో?

అనిత అలా చేయటానికి గల కారణమేమిటని నన్ను అడిగితే, నేను ఏమని సమాధానం చెప్పగలను?

"ప్లీజ్! ఆనంద్! టైమ్ ఈజ్ ప్రెషస్! ఈ రాత్రికి బ్లడ్ ఇవ్వకపోతే ఆ వ్యక్తి ప్రాణాలు దక్కవు. నాకు చాలా కావలిసిన వ్యక్తి. ప్లీజ్!" అంటూ ప్రాధేయ పడ్డాడు.

"ఆల్ రైట్!" అనేసి కారును పక్కగా పార్క్ చేసి శేఖర్ వెనకె వార్డ్ లోకి నడిచాను.

(సశేషం)

## (క్రిందటి సంచిక తరువాయి)

"థాంక్యూ, మిస్టర్ ఆనంద్!" అన్నాడు శేఖర్, నా ముఖం లోకి కృతజ్ఞతతో చూస్తూ.

నా శరీరం బాగా నీరసించి పోయింది. అడుగు తీసి అడుగు వేయాలంటేనే కష్టంగా ఉంది.

అలానే మెల్లగా అడుగులు వేస్తూ కారు దగ్గరకు చేరాను. శేఖర్ నా వెనకే వచ్చాడు.

నా రక్తంతో ఓ ప్రాణాన్ని నిలబెట్ట కలిగినా, ఆ సంతృప్తి శేఖర్ ముఖంలో నాకు కనిపించ లేదు. అతని ముఖంలో ఆవేదన ఇంకా రూపు మాయలేదు.

"ఈ పరిస్థితిలో నువ్వు ఇంటికి వెళ్ళటం కంటె మా ఇంట్లో రెస్ట్ తీసుకుంటే బాగుంటుంది."

"లేదు, శేఖర్! నేను వెళ్ళిపోతాను. ఇప్పటికే బాగా ఆలస్యమై పోయింది."

"అడగటం మరిచి పోయాను. ఇంత అర్ధరాత్రి పూట నువ్వు హాస్పిటల్‌కు ఎందుకు వచ్చావ్?"

"నీకు కావలిసిన వాళ్ళకు రక్తదానం చేయటానికి!" నిర్లిప్తంగా సమాధానం చెప్పాను.

"ఎగ్జాక్ట్‌లీ! నువ్వు సమయానికి వచ్చి ఉండకపోతే ఎంత ఘోరం జరిగి ఉండేదో ఊహించటానికే భయంగా ఉంది. థాంక్యూ వెరీ మచ్!"

మౌనంగా నేను కారు డోర్ తెరిచాను. వెనక సీట్లో నిద్ర పోతున్న బుజ్జిని చూడగానే స్తంభించి పోయాను. బుజ్జి అక్కడి కెలా వచ్చాడో నా కర్థం కాలేదు. అంతా అయోమయంగా ఉంది. నేను చూస్తున్నది కలా, నిజమా అనే అనుమానంకూడా కలిగింది.

"శేఖర్! బుజ్జి ఎలా వచ్చాడిక్కడికి?"

"వాళ్ళమ్మ తీసుకొచ్చింది!"

"శేఖర్! అనుపమ ఇక్కడకు వచ్చిందా?" అని అడిగాను, బుజ్జిని ఎత్తుకుని భుజాన వేసుకుంటూ.

"ఇంట్లోంచి వెళ్ళిపోయిన కూతురును వెతుక్కుంటూ వచ్చింది!"

శేఖర్ మాటల తీరు, ప్రవర్తన నాలో అనుమానాన్ని రేపాయి. అనిత ఇంట్లోంచి వచ్చిన విషయం శేఖర్‌కు ఎలా తెలిసింది?

అనుపమకూడా బుజ్జిని తీసుకుని అనితను వెతుక్కుంటూ వచ్చిందా? అయితే, హాస్పిటల్‌కు రావలసిన అవసరం ఎందుకు కలిగింది?

"శేఖర్! ను వ్వేదో విషయాన్ని దాస్తున్నావ్! ఏం జరిగిందో వివరంగా చెప్పు."

"ఆనంద్! అన్ని విషయాలూ అందరితోను చెప్పుకునేవిగా ఎప్పుడూ ఉండవు! కొన్ని విషయాలను మనస్సులోనే దాచుకుని కుమిలి పోవటం అలవాటు చేసుకోవాలి."

"శేఖర్!" అన్నాను అసహనంగా.

"అవును, ఆనంద్! అర్ధరాత్రి పూట ను వ్విలా ఎందుకు వచ్చావని అడిగితే నీవు అసలు విషయాన్ని చెప్ప గలిగావా? లేదు. ఎందుచేత? అనిత ఇంట్లోంచి వెళ్ళిపోయిందని, ఆమెను వెతుక్కుంటూ బయలు దేరానని నీవు చెప్పలేక పోవటానికి కారణం నీ మనస్సు లోని పాపభీతి! కన్న కూతురు కోసం చేయలేని త్యాగాన్ని, సహాయాన్ని ఏ అనామకుడు కోసమో చేయటానికి సిద్ధపడే నీ మనస్తత్వం నాకు బాగా తెలుసు."

"శేఖర్! నువ్వు చెప్పే మాటలు నా కర్థం కావటం లేదు! అనుపమ ఎక్కడుంది? ప్లీజ్! చెప్పు?"

"ఆనంద్! ఆ విషయాన్ని గురించి తెలుసుకునే ముందు నేను వేసే ప్రశ్న లకు సమాధానం చెప్పు. అనిత ఇంట్లోంచి ఎందుకు వెళ్ళిపోయింది? అందుకు కారణం ఎవరు?"

శేఖర్‌కు ఎలా సమాధానం చెప్పాలో తెలియక చూపులు పక్కకు మళ్ళించాను.

"నాకు తెలుసు. ఆ ప్రశ్నకు నువ్వు సమాధానం చెప్పలేవు! రాత్రి మా ఇంటికి వచ్చినప్పుడు అనిత నిద్ర పోతూంది. బుగ్గల మీద చారికలు కట్టిన కన్నీళ్ళకు, వాచిపోయిన ఆమె కళ్ళకు కారణ మేమిటో నేను ఊహించ గలిగాను. అనిత పట్ల ను వ్వెలా ప్రవర్తిస్తున్నావో నేను చాలా రోజుల క్రితమే గ్రహించాను. నీ ప్రవర్తనలో కలిగిన మార్పుకు కారణం కూడా నాకు తెలుసు, ఆనంద్! మనిషి మనసు అద్దం లాంటిది. ఆ అద్దం భద్రంగా ఉన్నంత కాలమే ఎదుట నిలిచిన ప్రతిబింబాలు స్పష్టంగా కనిపిస్తాయి. కాని, ఆ అద్దం ఏదైనా అజ్ఞాతశక్తి తాకిడికి బల్లై పగిలిపోతే మనకు కనిపించేవి వికృత రూపాలే. మనిషికి కావలసింది మరణించేవరకు మారిపోని మంచి మనస్సు! పరిస్థితులకు లొంగిపోయి ఆదర్శాన్ని చూపించినంత మాత్రాన బాధ్యత తీరి పోదు! తాను నమ్ముకున్న ఆదర్శాలకు కలకాలం కట్టుబడి ఉండగలిగే వాడే నిజమైన ఆదర్శ పురుషుడు. పెళ్ళి చేసుకుని పెళ్ళాం బిడ్డల హృదయ ఆను చిత్రహింస పెడుతున్న నీ కంటే లోకం దృష్టిలో మోసగాడుగా మి... పోయి తన హృదయంలో దావాగ్ని దాచుకున్న అమర్ ఎంతో ఉన్నతుడు!"

"శేఖర్! అనవసరమైన ప్రసక్తి తీసుకు వచ్చి నా మనస్సు పాడు చేయకు. అమూ ఎక్కడుందో చెప్పు" అన్నాను కోపంగా.

"అమర్ అనుపమను మోసం చేస్తా డని నేనుకూడా ఊహించ లేదు. కారణం అతని మనస్తత్వం నాకు బాగా తెలియ టమే. అతను ఏ పరిస్థితుల్లో అలా చేయవలసి వచ్చిందో నాకు వివరంగా ఉత్తరం వ్రాసేవరకు నేనుకూడా అతని ప్రవర్తనను అపార్థం చేసుకున్నాను. ఆ ఉత్తరం చదివితే కాని అమర్ వ్యక్తిత్వం నాకు అర్థం కాలేదు. తన పరిస్థితిని, ఉనికిని ఎవ్వరికీ తెలియజేయవద్దని అమర్ నన్ను కోరటం చేత ఇంతవరకు అతన్ని గురించి నీకు కాని, అనుపమకు కాని నేను చెప్పలేదు. కాని, ఏదో ఒక నాటికి ఆ ఉత్తరానికి అవసరం ఏర్పడు తుందని నాకు తెలుసు! అందుకనే, సంవత్సరాలు గడిచినా ఆ ఉత్తరాన్ని భద్రంగా దాయగలిగాను" అంటూ జేబులోంచి ఓ కవరును బయటకు తీశాడు.

"ఈ ఉత్తరం చదివి ఆ పరిస్థితుల్లో నువ్వైతే ఏం చేసేవాడివో నాకు చెప్పు" అంటూ నా చేతికి అందించాడు కవరును.

బుజ్జిని ఎత్తుకొనే, కవర్ లోంచి ఉత్తరాన్ని బయటకు తీశాను. చాలా కాలం క్రితం వ్రాసిందన్న విషయం ప్రస్ఫుటమైంది దాన్ని చూడగానే. ఉత్తరాన్ని మనస్సులోనే చదువుకొన్నాను.

'శేఖర్! ఈ ఉత్తరం చేరేనాటికి నీ మనస్సులో నా కెలాంటి స్థానం ఉంటుందో నాకు తెలుసు. నన్నొక వంచకుడుగా, మోసగాడుగా భావిస్తున్నావు కదూ? అనుపమకు ఇంత అన్యాయం జరుగుతుందని నీ వెప్పుడూ ఊహించి ఉండవు. ఆమె ప్రేమ ఇలా భగ్న మౌతుం దని నీవు కలలోకూడా భావించి ఉండవు. కాని, పరిస్థితుల విష వలయంలో చిక్కు కొని లోకం దృష్టిలో, ముఖ్యంగా అనుపమ దృష్టిలో నేనొక స్వార్థపరుడుగా, గోముఖ వ్యాఘ్రంగా నిలిచి పోవలసిన దుఃస్థితి కలిగింది. అనుపమను మనస్ఫూర్తిగా ప్రేమించాను. మా స్నేహం పవిత్ర మైనది. మా ప్రేమ పవిత్రమైనది మానసికంగా మాత్రమే మా హృదయాలు ఏకమయ్యాయి. వివాహం చేసుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు నిర్మించు కోవాలని ఎంతో ఆశ పడ్డాను నేను.



## 'భక్త పోతన'

రసభరితమైన 'భక్త పోతన' నాటకాన్ని ఇటీవల చెన్నపురి ఆంధ్ర మహాసభ వారు కొత్తా సూర్య నారాయణ రావు హాలులో ప్రదర్శించారు. శ్రీ అయ్యగారి విశ్వేశ్వరరావు రచించిన ఈ నాటకంలో శ్రీయుతులు ఎమ్. గురు నాథం, కె. శ్రీరామమూర్తి, కె. వి. రామచంద్రరావు, సి. ఎతిరాజులు, ఎమ్. రాజారాం, కె. వి. భీమసేనరావు, ఎమ్. డి. బాలకృష్ణ, జి. కన్నయ్య నాయుడు, కె. వి. రమణరావు, పి. వి. శివలింగస్వామి, శ్రీమతి రేణుకాదేవి, కుమారి కె. పద్మిని, మున్ని, జయలత పాల్గొన్నారు.

ప్రధాన అతిథిగా శ్రీ ఎస్. ఎస్. రెడ్డి పాల్గొని చెన్నపురి ఆంధ్ర మహాసభ సాంస్కృతిక శాఖ వారి కృషిని అభినందించారు. శ్రీ జె. వి. సోమయాజులు స్వాగతం పలికారు. శ్రీ బులుసు వి. ఎస్. ఎస్. మణి వందన సమర్పణ చేస్తూ అందరి సహాయ సహకారాలతో సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలను నిర్వహించడమే తమ ధ్యేయమన్నారు. ✱

# పగిలిన అద్దంలో చెదిరిన బింబాలు





# 'స్టూడెంట్ నైట్'

కొందరు కొన్ని పనులు చేయడానికే పరిపోతారు. మరి కొందరు చేసిన కొన్ని పనితో సంతృప్తి పడతారు. మరో కొందరు ఉన్నారు— ఏ పని అయినా చేయగలరు. చేసే ప్రయత్నం, చేయాలన్న పట్టుదల, ఆశయం మీద దీక్ష, కర్తవ్యం మీద నమ్మకం— ఇవి ఉంటే చేసిన ప్రతి పనీ ముత్యాల ముగ్గులు పెట్టిన పెళ్ళి పందిరిలా ఉంటుంది. అదే అనిపించింది ఇటీవల 'కళాసాగర్' సాంస్కృతిక సంస్థ ఏర్పాటు చేసిన 'స్టూడెంట్ నైట్' కార్యక్రమం చూస్తే! •

సినిమాలు, నాటకాలు, నృత్యాలు— ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నాలుగు సంవత్సరాలుగా, మంచి నిర్మాణాత్మక పద్ధతితో, డాక్టర్ ముద్దుకృష్ణారెడ్డి వంటి సహృదయుని నాయకత్వంలో నిర్వహించుకొంటూ వస్తూ, దేశంలోనే పలుగురి చేతా మంచి సంస్థ అనిపించుకుంటున్న 'కళాసాగర్' వారు, మొన్న మొన్ననే జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

వీరి ఆలోచనలు ప్రతి సారీ ఏదో ఒక కొత్తని ప్రవేశ పెట్టడం కోసమే ఎదురు చూస్తుంటాయి. అందుకు ఉత్సాహవంతుడైన శ్రీ టి. వి. కె. శాస్త్రి కృషి అడుగడుగునా కనిపిస్తుంటుంది.

తమ సంస్థలో వందలాది సభ్యులున్నారు. వారి కోసం ఏవో సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు జరుగుతూనే ఉంది. మరి సభ్యుల పిల్లల ఉత్సాహానికీ ఒక వేదికను నెలకొల్పి, వారిలోని సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి డాక్టర్ రెడ్డి, శ్రీ శాస్త్రి వంటి పెద్దలు తీసుకున్న శ్రద్ధకు నిదర్శనమే విద్యార్థులక క్విజ్ కార్యక్రమం.

నటి కాంచన నిర్వహించిన క్విజ్ కార్యక్రమంలో నాలుగైదు వర్గాలుగా పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పచ్చయప్పాస్ కళాశాల హిందీ ఉపన్యాసకులు శ్రీ సాయిప్రసాద్ ఆధ్వర్యంలో క్విజ్ సరదాగా జరిగింది.

ముగ్గురు చిన్నారి పాపలు బుర్రకథ చెప్పారు. ధ్వన్యనుకరణ, విచిత్ర వేషధారణ, ఏకపాత్రాభినయం, 'దేముడూ, నీకు దిక్కెవరు' నాటిక ప్రదర్శన అనంతరం కరతాళ ధ్వనుల మధ్య కార్యక్రమం ముగిసింది.

డాక్టర్ ముద్దుకృష్ణారెడ్డి స్వాగతం పలికి సినీ నటుడు శ్రీ రామకృష్ణను ఆహ్వానించగా ఆయన 'కళాసాగర్'ను అభినందించారు.

ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీ బి. ప్రసాదరావు హాజరై ఉపన్యసించారు.

కార్యదర్శి శ్రీ సుభాన్ పర్యవేక్షణలో కార్యక్రమం సరదాగా జరిగింది.

—ఎల్లోరా

---

న్నగారితో చెప్పి ముహూర్తం పెట్టిద్దామని మా ఊరు వెళ్ళాను. కాని, అక్కడ అకస్మాత్తుగా నా ఆరోగ్యం దెబ్బ తింది. హాస్పిటల్లో చేర్చారు.

''మీ అబ్బాయి వైవాహిక జీవితానికి అనర్హు''డని డాక్టర్‌గారు ఏ క్షణాన నాన్నగారికి చెప్పారో ఆ క్షణమే నా జీవితం అందని అగాధాల్లోకి కూలిపోయింది. ఆ పరిస్థితిలో ఏం చేయాలా అన్న విషమ సమస్య నాకు ఎదురైంది. ప్రేమించిన వ్యక్తికి నా ఉనికినికూడా తెలియజేయకుండా దూరమై ఆమె జీవితాన్ని మరో మలుపు వైపు మళ్ళించాలా? లేక స్వార్థపరుడినై ఆమెను వివాహం చేసుకుని ఆమె జీవితంలో ప్రళయం సృష్టించాలా? శేఖర్! నిష్కల్మషమైన ప్రేమ ఎప్పుడూ స్వార్థానికి దూరంగానే ఉంటుంది. వలపు కోర్కెలు ఫలించబోయే మధుర క్షణాల కోసం వేయి కన్నులతో ఎదురు చూడటం ఏ వధువుకైనా సహజమే. మాతృమూర్తి కావాలని ఏ గృహిణి అయినా కాంక్షించటంలో తప్పు లేదు. అనుపమ భవిష్యత్తు, కోర్కెలు నాశనం చేయటం నా కిష్టం లేదు. ఆమెకు దూరంగా ఉండటమే మంచిదనిపించింది. స్వంత ఊరు వదిలేసి మనశ్శాంతి కోసం దేశ పర్యటనకు బయలుదేరాను. నీవు ప్రాణ స్నేహితుడవన్న భావంతోనే మనస్సు విప్పి వ్రాయగలుగుతున్నాను. కాని, ఒక్క మనవి— దయచేసి నా విషయం అనుపమ వాళ్ళకు తెలియనివ్వకు. ఆమె నన్ను మరిచిపోయి మరొకరిని వివాహం చేసుకుని సుఖంగా బతకాలి. అదే నాకు కావలసింది. ఎప్పుడైనా నిన్ను చూడాలనిపిస్తే తప్పకుండా నీ దగ్గరకు వస్తాను. నేను ఉత్తరం వ్రాసినప్పుడల్లా జవాబు ఇస్తావు కదూ! నీ మిత్రుడు అమర్.''

''శేఖర్! ఎక్స్‌క్యూజ్ మి! అమర్ వ్యక్తిత్వాన్ని అంచనా వేయలేకపోయాను'' అన్నాను, తప్పు చేసిన వానిలా బాధ పడుతూ.

''లేదు, ఆనంద్! నువ్వు ఎవ్వరి వ్యక్తిత్వాన్ని అంచనా కట్టలేవు. అసలు నీ వ్యక్తిత్వం ఎలాంటిదో నీకే తెలియదు. నీ దొక వింత మనస్తత్వం! అనామకుడికి ప్రాణాన్ని ఇవ్వటానికైనా సిద్ధపడే నువ్వు అనిత మీద అణు మాత్రంకూడా జాలి చూపించలేదన్న విషయం నాకు తెలుసు! అందుకనే అసలు విషయం చెప్పకుండా అనితను బతికించటం కోసం నీ రక్తాన్ని దాన మడిగాను.''

నాకు నెత్తి మీద పిడుగు పడ్డట్లయింది.

అనితకు ప్రాణాపాయమా?

నేను రక్తాన్ని దానం ఇచ్చింది అనిత కేనా?

అసలు అనిత ఇక్కడి కెలా వచ్చింది?

''శేఖర్! దయచేసి ఏం జరిగిందో చెప్పు? అనిత ఎక్కడుంది? ప్లీజ్!'' అని అర్థించాను.

శేఖర్ సమాధానం చెప్పకుండా నన్ను స్పెషల్ వార్డులోకి తీసుకెళ్ళాడు.

మంచం మీద పడుకున్న అనితను, పక్కనే కూర్చున్న అనుపమను చూడగానే నా హృదయం ద్రవించింది.

చేతిలో ఉన్న బుజ్జిని శేఖర్‌కు ఇచ్చి అనిత దగ్గరి కెళ్ళి, ''పాపా, అనితా! చూడమ్మా! మీ నాన్నను వచ్చాను'' అన్నాను.

శేఖర్ నా దగ్గరకు వచ్చి, ''డోంట్ డిస్టర్బ్ హెర్! ప్రాణ గండం గడిచిపోయింది. కాస్సేపటికి స్పృహ వస్తుంది'' అంటూ నన్ను పక్కకు తీసుకెళ్ళాడు.

''శేఖర్! అస లీ ఘోరం ఎలా జరిగింది?''

''ఆనంద్! విధి లీల విచిత్రమైంది! ఏ క్షణంలో ఏం జరుగుతుందో మనం ఊహించలేం! అర్ధరాత్రిపూట ఇంట్లోంచి వచ్చేసిన అనిత అకస్మాత్తుగా లారీ ప్రమాదానికి గురి అయింది. తన ప్రాణాన్ని కూడా లెక్క చేయకుండా ఆ త్యాగమూర్తి రక్షించి ఉండకపోతే పాప మనకు దక్కేది కాదు.'' శేఖర్ కళ్ళలో నీళ్ళు కనిపించాయి.

''నా పాప ప్రాణాలను కాపాడిన ఆ త్యాగమూర్తి ఎవరు? ఆయన కెలా ఉంది? ఆయ నెక్కడున్నారు?'' ఆత్రంగా అడిగాను.

శేఖర్ నన్ను పక్క గదిలోకి తీసికెళ్ళాడు.

నేను గదిలోకి అడుగు పెట్టడం, ఆ గదిలోని మంచం మీద ఉన్న వ్యక్తి ముఖం మీద నర్స్ తెల్ల బట్ట కప్పటం ఒకేసారి జరిగాయి.

నేను క్షణం పాటు కొయ్య బారిపోయాను.

శేఖర్ కళ్ళ వెంట నీళ్ళు జలజలా కారుతున్నాయి.

మంచం దగ్గరగా వెళ్ళి, ''ఆనంద్! నీ పాప ప్రాణాలను కాపాడిన త్యాగమూర్తి. . .'' అంటూ ఆ వ్యక్తి ముఖం మీదున్న బట్టను తొలగించాడు.

నా కళ్ళు అశ్రు పూరితాలయ్యాయి.

అతన్ని గుర్తించాను.

'అమర్!' అస్పష్టంగా గొణిగాయి నా పెదాలు.